17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 09 జూన్ 2024 | పేజీలు 9

నగర అభివృద్ధికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చొరవ చూపారు. శనివారం జిల్లా కలెక్టర్ ను నగరపాలక సంస్థ అధికారులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో నగర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించి ప్రధానంగా చర్చించారు.



# నగర అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

వర్షాలు అధిక సంఖ్యలో కురుస్తున్న నేపథ్యంలో నగరంలో నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లపై ఎలాంటి వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలలో చెత్తాచెదారం పేరుకు పోకుండా చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో ప్రధానంగా చర్చించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నగరంపై ప్రత్యేక దృష్టి పెట్టి నగరంలో అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టారు.

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
ఎన్నికల హామీలలో ప్రధాన హామీ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అత్యంత కీలకంగా తీర్చిదిద్ది నగరవాసులకు వాటిని కానుకగా అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. అదే విధంగా నగర శివారు ప్రాంతంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ అంశానికి సంబంధించి శాశ్వత పరిష్కారాన్ని చూపేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాల్సిన తీరుపై వారితో ప్రత్యేక ప్రణాళికలో ఏర్పాటు చేసుకొని వాటిని అనుగుణంగా తీర్చిదిద్దుకునేందుకు ఆయన ప్రయత్నాలు చేపట్టారు.

నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

**అధికారులతో ప్రత్యేక సమావేశం**

**అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

02 పేజీలో



## కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయాం

**రామోజీరావు మృతి రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు**

**మా కుటుంబానికి వ్యక్తిగతంగా చాలా నష్టం జరిగింది**

**మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆవేదన**

**పరిటాల శ్రీరామ్ తో కలసి రామోజీరావు కు ఘనంగా నివాళి**

**అన్యాయంను ప్రశ్నించే ధైర్యం రామోజీరావు ... పరిటాల శ్రీరామ్**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రామోజీరావు మృతి 2తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని.. వ్యక్తిగతంగా మాకుటుంబానికి చాలా నష్టం అని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే

మిగతా 3లో



## అనంత నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి

వరద నిర్వహణపై 72 గంటల్లోగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి

» జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

» **నగరంలోని నడిమివంక, మరువవంక అక్రమణలపై చర్యలు తీసుకోవాలి** : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగర పాలక సంస్థ పరిధిలోని అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంత నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. వరద నిర్వహణలో భాగంగా భారీ వర్షం వచ్చి ఎక్కువ నీరు వస్తే ఎక్కడ నుంచి ఎక్కడికి పోతుంది, ఎక్కడ ప్రభావితం అవుతుంది అనే దానిపై వచ్చే 72 గంటల్లోగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నగరంలోని నడిమివంక, మరువవంకలు, డ్రైనేజీ వ్యవస్థపై నగరపాలక సంస్థ కమిషనర్ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్డి, ఎస్ఈ, టౌన్ ప్లానర్, డిపిఓ, తహసిల్దార్, తదితరులు పాల్గొనాలన్నారు. నడిమివంక, మరువవంకలు వెళ్లే ప్రాంతంపై పరిశీలించి, ఎక్కడ చెత్త ఉండేందుకు వీలు లేకుండా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మిగతా 02 »

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు...

అందుకు గ్రూప్ అడ్మిన్ లే బాధ్యులవుతారు..

తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే పోస్టులు పెడితే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా అందుకు గ్రూప్ అడ్మిన్లే బాధ్యులుగా పరిగణించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి హెచ్చరించారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించమన్నారు**

కౌంటింగ్ అనంతరం వాట్సప్, ఫేస్బుక్, సోషల్ మీడియాలో కొందరు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నట్లు పోలీసులకు సమాచారం వస్తుందని , ఇటువంటి రెచ్చగొట్టే పోస్టులకు స్వస్తి పలకాలని



మిగతా 4లో

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే...

పోస్ట్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్పీ గౌతమిశాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్నికల ఫలితాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం, తదితర సోషల్ మీడియాలో చాలా మంది రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నట్లు తెలుస్తోంది వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి హెచ్చరించారు. వాళ్లింటిని ముట్టడిస్తాం... వీళ్లింటిని ముట్టడిస్తాం... దాడులు చేస్తాం అంటూ బెదిరింపులు లేదా తీవ్రమైన హెచ్చరికలు చేస్తూ పోస్ట్ లు పెడుతున్నారు. వ్యక్తిగత దూషణలకు దిగడం... అవాస్తవాలు ప్రచారం చేస్తుండటం జరుగుతోంది అని తెలిపారు. ఇలా... రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితులు ఎదురవుతున్నాయి. సోషల్ మీడియాలో ఈతరహా పోస్టులు పెట్టె వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఫేస్ బుక్, వాట్సాప్‌లలో గ్రూప్‌అడ్మిన్‌లు గ్రూప్ సభ్యులు ఏదిబడితే అది పోస్ట్ చేయకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. లేకుంటే గ్రూప్ సభ్యులు చేసిన పోస్టులకు కూడా గ్రూప్ అడ్మిన్లే బాధ్యులు అవుతారు. ఒకవేళ అవి రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు, తప్పుడు ప్రచారాలు అయితే చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. రెచ్చగొట్టే పోస్ట్‌లు, ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం లేదా స్టేటస్‌లుగా పెట్టడం కూడా నిషిద్ధమని పేర్కొన్నారు. ఈ విషయంలో వాట్సాప్‌లోని గ్రూప్ అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## అస్వస్థతకు గురైన మదరసా విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అస్వస్థతకు గురైన రాయదుర్గం పట్టణంలోని మదరసా విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్ లో ఉన్న జామియా మహమ్మదీయ అరేబియా కళాశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారన్నారు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన విద్యార్థులకు వాంతులు, విరేచనాలు జ్వరాలు రావడంతో గుర్తించిన సిబ్బంది ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారన్నారు. ముందుగానే వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని చేయాలని కోరారు. నీటి వల్ల ,ఆహారం వల్ల, వాంతులు విరేచనాలతో అడ్మిట్ అయిన మదరసా విద్యార్థులకు వెంటనే చికిత్స అందించడం ద్వారా కొంతమంది కళాశాలకు వెళ్లడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి నాణ్యమైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.

## రేపు ఆలయ భూముల కౌలు వేలం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి ఆంజనేయ స్వామి ఆలయ భూములను కౌలు కు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఉరవకొండ సమూహ ఆలయ కార్య నిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం భూముల కౌలుకు సంబంధించి వేలం వివరాలను వెల్లడించారు. ఈనెల 10వ తేదీ ( రేపు సోమవారం) ఉదయం 11 గంటలకు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా దేవదాయ శాఖ ఆదేశాల మేరకు మూడు సంవత్సరముల కాలానికి (2024... 2025 నుంచి 2026... 2027, 10,06,2024 నుంచి 31,03,2027కొరకు) బహిరంగ వేలం ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం హిందూ ధర్మదాయ దేవదాయ శాఖ అధికారుల మంజూరుకు లోబడి ఉండునని చెప్పారు. రూ వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలం పాట ముగిసిన వెంటనే సంబంధిత మొత్తాన్ని చెల్లించి రసీదులు పొందవలెనని తెలిపారు. ఎలాంటి బకాయిలు ఉన్నా వేలంలో పాల్గొనేందుకు అలాంటివారు అనర్హులని వెల్లడించారు. వేలాన్ని రద్దు చేయుటకు, వాయిదా వేయడానికి దేవదాయ శాఖ అధికారులకు పూర్తి అధికారం ఉందని గుర్తు చేశారు. మిగతా వివరాలను సమూహ దేవాలయ కార్యాలయం గవి మఠం లోని అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## జర్నలిజానికి వన్నెతెచ్చిన రామోజీరావు

### - క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** విలువలతో కూడిన జర్నలిజం చేసిన ఘనుడు మహా యోధుడు రామోజీరావు అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు కొనియాడారు. జర్నలిజానికి అక్షర యోధుడు, అక్షర సూర్యుడు, అనితర సాధ్యుడు ఈనాడు ఈటీవీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమించిన సందర్భంగా, కనేకల్ మండల జర్నలిస్టుల నాయకులు ఆధ్వర్యంలో మరియు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లాలెప్ప, నాయకులు ఆనందరాజు మాట్లాడుతూ అతి సామాన్యుడిగా, ఈనాడు పత్రిక ఈటీవీ ఛానల్, మార్గదర్శి చిట్ ఫండ్స్, ప్రియా ఫుడ్స్ ఇలా అనేక సంస్థలను స్థాపించి ఉన్నత స్థాయికి ఎదిగి తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు రామోజీరావు అని కొనియాడారు. హైదరాబాదులో రామోజీరావు నిర్మించిన రామోజీ ఫిలిం సిటీ ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది గిన్నిస్ బుక్ రికార్డుల్లో చోటు సంపాదించుకుందని తెలిపారు. పత్రికారంగం తో పాటు వివిధ సంస్థల్లో సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించినట్లు తెలిపారు. పరిపూర్ణంగా ఏ పార్టీకి కొమ్ముకాకుండా అన్ని పార్టీలను సమానంగా చూస్తూ తన అక్షర గన్నుతో విద్రోక శక్తులను ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే నాయకులపై ధ్వజమెత్తిన ఘనత రామోజీరావుకి దక్కింది అన్నారు. కార్యక్రమంలో కనేకల్ జర్నలిస్టులు సభ్యులు గోవర్ధన్ శోభన్ బాబు, మధు సలీం, హుజుప, ఫక్రుద్దీన్, బాసు, జై తెదేపా నాయకులు చాంద్, రమేష్, మహబూబ్ సాబ్, నాగభూషణ, అనిల్ చౌదరి, జిలాన్, ముజ్జు, గోపాల్, తిప్పేస్వామి, షేక్ హుస్సేన్, రహిమాన్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.





### కుటుంబ పెద్ద దిక్కును

# కోల్పోయాం

▸▸ మొదటి పేజీ తరువాయి

వారు హైదరాబాద్ లోని రామోజీఫిలిం సిటీకి వెళ్లారు. అక్కడ రామోజీరావు పార్థివ దేహాన్ని చూసిన సునీత కన్నీరు పెట్టుకున్నారు. సునీత, శ్రీరామ్ ఇద్దరూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చాలా సేపు అక్కడే ఉండిపోయారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ మాకుటుంబం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. ఎప్పుడు వచ్చినా.. ఎంతో ఆప్యాయంగా పలుకరించే వారన్నారు. మాకు ఏ కష్టం వచ్చినా ఆయన వద్దకు వెళ్లేవారమని.. ఆయన చెప్పే ధైర్యం, సూచనలు ఎంతో బలాన్నిచ్చేవన్నారు. అలాంటి వ్యక్తి మరణించారంటే.. రెండు తెలుగు



రాష్ట్రాలే కాకుండా దేశం మొత్తం ఆవేదనతో నిండిపోయిందన్నారు. దేశ వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఉపాధినిచ్చిన వ్యక్తి రామోజీరావు అన్నారు. ఆయన ఆశయాలను వారి కుటుంబ సభ్యులు కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ప్రజలకు కష్టం వచ్చిన ధైర్యంగా స్పందించిన వ్యక్తి రామోజీరావు అన్నారు. మాలాంటి వారికి ధైర్యాన్నిచ్చి ముందుకు నడిపించే విధంగా పత్రిక, మీడియాను స్థాపించారన్నారు. ఎన్నో అభ్యుదయ భావాలతో, వినూత్నమైన ఆలోచనలతో సమాజం కోసం పని చేశారన్నారు. తెలుగు రాష్ట్రాలకు ఆయన మరణం తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. ఆయన ఆలోచనలు రాబోయే తరాలకు, మంచి సమాజ స్థాపనకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

### ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు మృతి...

## సమాజానికి తీరని లోటు

### దివంగత రామోజీరావుకు తెదేపా నివాళులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు మృతి ఎంతో బాధాకరమని, ఆయన మృతి సమాజానికి తీరని లోటుగా తెదేపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, ప్యారం కేశవానంద, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, మైనార్టీ నాయకులు చాబాల అల్లా బకాష్ తెలిపారు. చెరుకూరి రామోజీరావు మృతి పట్ల తెదేపా నాయకులు, కార్యకర్తలు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనేక రూపాల్లో సమాజానికి రామోజీరావు అందించిన సేవలను కొనియాడారు. రామోజీరావు లాంటి దార్శనికులు నూటికో, కోటికో ఒకరు పుడతారని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు



రాష్ట్రాలలో సినిమా, మీడియా రంగంలో ఎంతో మందికి ఆయన ఆదర్శనీయులని కొనియాడారు. అనేక వ్యాపార సంస్థలను నెలకొల్పి ఎంతోమంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చెరుకూరి రామోజీరావుకే దక్కుతుందన్నారు. నిత్యం ఈనాడు దినపత్రిక, ఈటీవీ తో సమాజాన్ని నిద్రలేపి నడిపించిన వ్యక్తి నిన్నటి రోజు శాశ్వత నిద్రలోకి వెళ్లిపోవడం ప్రతి ఒక్కరూ జీర్ణించుకోలేని విషయమని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, వార్డు సభ్యులు ఎం రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఈడిగ జగదీష్, పాతపేట గోవిందు, నిమ్మల ప్రసాద్, ఈడిగ విశ్వనాథ్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కొనకొండ్ల రాజేష్**

**కూడేరు, మేజర్ న్యూస్ :** ధర్మవరం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే సత్య కుమార్ ను భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి కొనకొండ్ల రాజేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం ఇన్చార్జిగా కొడకండ్ల రాజేష్ సత్య కుమార్ గెలుపునకు చేసిన కృషిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీని ఆదరించిన ప్రతి ఓటర్ దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవులు కూడా కలవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రామోజీరావు మృతికి సిపిఐ సంతాపం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పై సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ పత్రిక, టీవీ రంగంలో రామోజీరావు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అక్షర యోధుడు అస్తమించడం చాలా బాధాకరమన్నారు. ఇంటి పేరును చెరుకూరి రామోజీరావును ఈనాడు రామోజీ రావుగా ప్రకటించుకున్నారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి సిపిఐ జిల్లా సమితి తరపున సానుభూతిని తెలియజేశారు.

## సన్మార్గం దిశగా పయనించాలి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం గురివేపల్లి గ్రామంలో షాలేము ప్రార్థన మందిరము పరిచర్యలు ద్వారా ఘనంగా చిన్నారులు ప్రోగ్రాం జరిగింది. నిన్నివలె నీ పొరుగు వారిని ప్రేమించుము, సహాయము చేసె మంచి గుణ లక్షణము కలిగి ఉండాలని, తల్లిదండ్రులను సన్మానింపుము అని యేసు బోధనలు ఈ విధంగా ఉన్నాయని సంఘ కాపరి పి జాన్ పాల్ చిన్నారులకు తెలియజేశారు. చిన్నారులు డ్రాయింగ్ స్కిల్స్ గుడ్ స్టోరీస్ నేర్చుకుని దేవునిలోఆనందించారు. చిన్నారులందరికీ గిఫ్ట్ బాక్సులు నిత్యావసర సామాగ్రి అందించడం అయినది. ఈ కార్యక్రమంలో పాస్టర్ మోషే పి జాన్సన్, సంఘ స్తులు మారుతి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శారీరకంగా హింసించారని భర్తపై భార్య కేసు



**డి.హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్. సిద్దాపురం గ్రామంలో సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, బొమ్మనహల్ మండలం గోవిందవాడ గ్రామ నివాసి ఎం శ్రీధర్ అను అతనికియిచ్చి 31-12-2023వ తేదిన వివాహము జరిపించగా రూ.2,50,000ల నగదు, సుమారు 10 తులాల బంగారం ఇచ్చి పెళ్లి చేశారని అయితే శ్రీధర్ పెళ్ళి అయిన తర్వాత కొన్ని రోజులు బాగా చూసుకుని తర్వాత చిత్రహింసలు పెట్టే వారని దీనికి కారణం తన భర్త అక్రమ సంబంధం కలిగి ఉండి తనను వేధించేవాడని, అంతేకాకుండా తన భర్త శ్రీధర్, అత్త హనుముక్క, మామ రామాంజినేయులు, బావ రంగనాథ్ మరియు మరిది భాస్కర్ అను వార్లు అందురు శారీరకంగా హింసించారని అదనంగా రూ.2,50,000లు కట్నంగా తన తల్లిదండ్రుల నుండి ఇప్పించుకొని వస్తే కాపురం చేయిస్తామని లేకపోతే విడాకులు ఇప్పిస్తామని బెదిరించినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# జనసేన విజయం చారిత్రాత్మకం...

## ఆంజనేయ స్వామి దేవాలయంలో జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సారధ్యంలో 100 శాతం స్ట్రైక్ రేట్ తో సాధించిన



విజయం చారిత్రాత్మకమని జనసేన నగర కార్యదర్శిలు వెంకటరమణ, లాల్ స్వామి లు పేర్కొన్నారు. జనసేన విజయాన్ని పురస్కరించుకొని నారాయణపురం ఆంజనేయస్వామి దేవాలయంలో నాయకులు లాల్ స్వామి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో సహనంతో పాటు త్యాగాలు చేసి కూటమి ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈరోజు కూటమి సాధించిన విజయంలో జనసేన పాత్రను ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడుతున్నారంటే అది తమ అధినేత పవన్ కళ్యాణ్ ముందు చూపుకు, వ్యూహ చాణిక్యానికి నిదర్శనమన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించినందుకు ఆంజనేయ స్వామికి తమ మొక్కుబడులు చెల్లించుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వల్లెం శెట్టి శోభ, బళ్లారి అశోక్, బళ్లారి అనిల్, బళ్లారి సుధాకర్, అరటికాయల రామంజి, లక్ష్మన్న ముత్యాల రెడ్డి, టీ స్టాల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# దగ్గుపాటి ఇంటి వద్ద తగ్గని కార్యకర్తల తాకిడి

## శుభాకాంక్షలు తెలిపేందుకు

## పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అధికారులు

## అందర్నీ ఆప్యాయంగా పలుకరించిన దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచి 5రోజులు కావస్తున్నా.. దగ్గుపాటి ఇంటి వద్ద సందడి ఏమాత్రం తగ్గలేదు. ఆయన రెండు రోజుల పాటు విజయవాడ పర్యటన ముగించుకుని.. అనంతపురం రాగానే మళ్లీ కార్యకర్తలు సందడి మొదలైంది. అర్బన్ కార్యాలయం వద్దకు వందలాదిగా నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు శుభాకాంక్షల వెల్లువ సాగింది. ప్రతి ఒకర్నీ ఆయన ఆప్యాయంగా పలుకరించారు. అందరం సమిష్టిగా కష్టపడటం వల్లనే ఈ విజయం వచ్చిందని దగ్గుపాటి తెలిపారు. ఇది నా ఒక్కడి విజయం కాదని.. అందరం సమిష్టిగా పని చేయడం వలనే వచ్చిందన్నారు. భవిష్యత్ లో మనం ప్రజల కోసం బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# అభ్యుదయ మార్గదర్శి రామోజీరావు

## కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి సంతాపం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** "ఈనాడు" సంస్థల ఛైర్మన్, రామోజీ గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు (88) మృతి అత్యంత బాధాకరమని ప్రముఖ కాలమిస్ట్, సామాజిక కార్యకర్త, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అభ్యుదయ మార్గదర్శిగా చిరస్మరణీయుడిగా చరిత్రలో నిలుస్తారని కొనియాడారు. తాను వ్యక్తిగతంగా ఆయనను కలిసిన 2019 సెప్టెంబర్ 16 వ తేదీ తన జీవితంలో మరచిపోలేని రోజన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలోని ఛైర్మన్ ఛాంబర్ లో దాదాపు ఇరవై నిమిషాల పాటు జీవిత ప్రస్థానం గురించి పలు విషయాలు తెలియజేసి స్ఫూర్తినింపారన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్య, మహిళా సాధికారత వంటి అంశాలపై "ఈనాడు" దినపత్రికలో తాను రాసిన వ్యాసాల సంపుటి "సాధికారత" పుస్తకాన్ని ఆయనకు స్వయంగా అందజేయడం తన అదృష్టమని తెలిపారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికి, లెక్క చేయకుండా ఒక లక్ష్యంతో పట్టుదలతో ఉన్నత స్థానానికి చేరుకొని తన సంస్థలను అత్యున్నత శిఖరాల్లో అగ్రగామిగా నిలబెట్టిన మహావ్యక్తి రామోజీరావు అన్నారు. అలాంటి వ్యక్తులు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన మృతికి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## నగరంలో ఫ్రీ లెఫ్ట్ తో

# ట్రాఫిక్ నియంత్రణ

## అనంతపురము టౌన్ నందలి వాహనదారులకు విజ్ఞప్తి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎస్పీ వారి ఉత్తర్వుల మేరకు శనివారం అనంతపురము టౌన్ నందు ప్రధాన కూడళ్ళు అయిన టవర్ క్లాక్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్ మరియు సూర్యనగర్ సర్కిల్ నందు వాహనదారులు వెళ్లేందుకు "ఫ్రీ- లెఫ్ట్ " ఏర్పాటు చేస్తూ బారికేడ్లు ఏర్పాటు చేయడము జరిగింది.

**టవర్ క్లాక్ సర్కిల్:-** 1. ఎన్టీఆర్ సర్కిల్ వైపు నుండి సప్తగిరి సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు 2. పీటీసీ ఫ్లై ఓవర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వెళ్ళేందుకు-3 బారికేడ్లు 3. సప్తగిరి సర్కిల్ వైపు నుండి పీటీసీ ఫ్లై ఓవర్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు

**సప్తగిరి సర్కిల్:-** 1. రాజు రోడ్డు నుండి సూర్యనగర్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-3 బారికేడ్లు, 2. సూర్యనగర్ సర్కిల్ వైపు నుండి అంబేద్కర్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-3 బారికేడ్లు, 3. అంబేద్కర్ సర్కిల్ వైపు టవర్ క్లాక్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-3 బారికేడ్లు.

**శ్రీకంఠం సర్కిల్ :-** 1. ఆర్టీసీ బస్ స్టాండ్ వైపు నుండి జీవన జ్యోతి సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు, 2. జీవన జ్యోతి సర్కిల్ వైపు



నుండి రాజు రోడ్డు వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు, 3. రాజు రోడ్డు నుండి ఎన్టీఆర్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు, 4. ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్ స్టాండ్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు.

**సూర్యనగర్ సర్కిల్:-** 1. కలెక్టరు ఆఫీసు వైపు నుండి సప్తగిరి సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు , 2. జీవన జ్యోతి సర్కిల్ నుండి ఓల్డ్ టౌన్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు , 3. సప్తగిరి సర్కిల్ వైపు నుండి జీవన జ్యోతి సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు.

పైన తెలిపిన విధముగా ఆయా కూడలి నందు ఈ రోజు ఉదయము నుండి వాహనదారులు "ఫ్రీ-లెఫ్ట్" వెళ్ళేందుకు కొత్త బారికేడ్లను ఏర్పాటు చేయడము జరిగినది. దీనికి అనుగుణంగా వాహనదారులు సదరు రూట్ ల నందు ఫ్రీ లెఫ్ట్ అయితే డైరెక్ట్ గా వెళ్లేందుకు అవకా శము కల్పించడము జరిగింది. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించడము వలన అనంతపురము టౌన్ నందు ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు దోహదకారి కాగలరని విజ్ఞప్తి చేయడమైనది.

# రామోజీరావు మరణం తీరని లోటు...

## సామాజికవేత్త, రచయిత కేఎండి అలీఖాన్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరని లోటని సామాజికవేత్త ప్రముఖ రచయిత కే ఎం డి అలీఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంకట్రావు కాలం నుండి తాజా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వరకు ఈనాడు సంస్థ మీడియా రంగంలో ప్రభంజనం సృష్టించిందన్నారు. మీడియా.. వ్యాపార.. సినీ రంగాల్లో ఆయన సాధించిన విజయాలు, చారిత్రాత్మక సేవలు.. చిరస్థాయిగా నిలిచిపోతాయని.. అలాంటి మహనీయుడుని కోల్పోవడం ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. తెలుగు భాష సేవారంగంలో అలీ ఖాన్ చేస్తున్న కృషిని ఓ సమావేశంలో రామోజీరావు అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే

# చర్యలు తప్పవు...

▸▸ మొదటి పేజీ తరువాయి

లేదంటే పోలీస్ శాఖ పరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎస్పీ



హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలలో కొందరు రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారని సమాచారం అందింది. ఇలాంటి పోస్టులు వ్యాపింపచేయడం ద్వారా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తు న్నారు. గ్రూపులలో ఎవరైనా శాంతి భద్రతలకు ప్రశాంతతకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెడితే అలాంటి వారిపైనే కాకుండా గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.

## వివాదాస్పద పోస్టులు, తప్పుదారిపట్టించే సమాచారం పెట్టినవారిని గ్రూప్ నుండి వెంటనే తొలగించాలి

రెచ్చగొట్టే పోస్టులు వదంతులు తప్పుడు ప్రచారాలు అయితే వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. అసత్య ప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి చర్యలు సామాజిక శాంతి భద్రతలకు ప్రమాదకరమని వీటిని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా చర్యలు చేపడతామన్నారు. ప్రజలు సామాజిక శాంతి భద్రతలను, కాపాడుకోవడానికి అందరూ సహకరించి ఇలాంటి నేరచర్యలను అరికట్టాలని, ఇలాంటి వదంతులు ఎవరు నమ్మవద్దని ఎస్పీ మాధవ రడ్డి కోరారు.

## నారా లోకేశ్, అచ్చెన్నాయుడును

# కలిసిన ఉమ్మడి అనంత నేతలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**





సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలుపొంది ఈనెల 12వ తేదీన నాల్గవసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం చేస్తున్న శుభ సందర్భంగా శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడల తోపాటు మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ రవీంద్ర (నాని)లను ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వడ్డె సిమెంట్ పోలన్న, సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలనను ప్రజలు అంతమొందించి, చంద్రబాబు పాలనకు పట్టం కట్టారన్నారు. ఈనెల 12వ తేదీన సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# రామోజీరావుకు ఘన నివాళులు

**అనంతపురం మేజర్ న్యూస్ :** పామిడి.పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రామోజీ గ్రూప్స్ ఆఫ్ కంపెనీ అధినేత రామోజీరావుకు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటంకు పూలమాలలు వేసి మౌనం పాటించారు. అనంతరం ఆయన పత్రికా రంగం, టెలివిజన్ రంగం, సమాజ సేవకు చేసి న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు, మాజీ సర్పంచు శ్రీనివాసులు, నాయకులు సు కప్ప, శ్రీరాములు, వెంకటరాముడు, టపాల్, పత్రాశ్రీనివాసులు, షేక్షా, హరి తదితరులు పాల్గొన్నారు.





## సాంఘిక సంక్షేమ శాఖ జెడికి సన్మానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడిగా మధుసూదన్‌రావు బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన నాల్గోవ తరగతి ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఉద్యోగులకు పంచిపెట్టారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో జెడి మధుసూదన్‌రావు నాల్గోవ తరగతి ఉద్యోగులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అనంతపురము ఏస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యం.తిప్పయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కూక్‌లు, వాచ్‌మెన్లు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఆంధ్ర భవన్‌లో రామోజీరావుకు అనంత ఎంపీ లక్ష్మీనారాయణ ఘన నివాళి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీలోని ఆంధ్ర భవన్ లో అక్షర యోధుడు రామోజీరావు చిత్రపటానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ఘన నివాళులు అర్పించారు. తెలుగువారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిబద్ధతతో నిరంతరం శ్రమించిన ఆదర్శప్రాయులు రామోజీరావు మరణం తెలుగు జాతికి తీరని లోటని.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ అశ్రు నివాళి అర్పించారు.

## ఆయన మరణం తెలుగుజాతికి తీరని లోటు...

### - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మీడియా.. వ్యాపార.. సినీ రంగాల్లో అకుంఠిత దీక్షతో ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచిన అక్షర శిల్పి రామోజీరావు మరణం తెలుగు జాతికి తీరని లోటు అని జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అన్నారు. ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం పద్మ విభూషణుడుగా గౌరవించిందన్నారు. ఆయన కుటుంబానికి అనంతపురం జిల్లా జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు వరుణ్ పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని రాప్తాడు మండలం హంపాపురం జాతీయ రహదారి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి నగరానికి చెందిన బాబు అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంలో నగరం నుంచి రాప్తాడు మండలంలోని మాంటిసోరి పాఠశాల వద్దకు ఇంటర్వ్యూల కోసం వెళ్తుండగా హంపాపురం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి



బోల్తాపడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికుల సమాచారం మేరకు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ పదవికి

# ఎల్‌ఎం ఉమా మోహన్‌రెడ్డి రాజీనామా..





అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ పదవికి ఎల్‌ఎం ఉమా మోహన్ రెడ్డి శనివారం రాజీనామా చేశారు. ఆమె తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ప్రసన్న కుమర్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమకు పంపించారు. రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో టిడిపి,జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో కార్పొరేషన్ల చైర్మన్లు, నామినేటేడ్ చైర్మన్లను రాజీనామా చేయించి ఆమో దించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమర్ ప్రసాద్ అన్ని శాఖల సెక్రటరిలను ఆదేశించారు. అందులో భాగంగానే జిల్లా గ్రంథాలయ సంస్థ పదవికి ఎల్‌ఎం ఉమామోహన్‌రెడ్డి రాజీనామా చేశారు. ఇంతకాలం తనకు సహకరించిన గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్రంలో గెలిచిన వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది ఎల్‌ఎం ఉమా మోహన్‌రెడ్డి దంపతులను కలసి పుష్పగుచ్ఛాలు అందచేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమికి అభినందనలు..

### – ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్షులు రామానాయక్, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్



ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్షులు రామా నాయక్



ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించిన తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమికి ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్షులు రామా నాయక్, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేతన సవరణలో లోపాలు, కరువు బత్యం ప్రకటించడంలో జాప్యం, పెండింగ్ ఆర్థిక బకాయిలు విడుదల చేయడం గురించి ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని పోరాటాలు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నూతనంగా ఏర్పడబోతున్న ఎన్డీఏ ప్రభుత్వం పై సమస్యలన్నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యత నిచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ విషయమై రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సంపూర్ణ సహకారాలు నూతన ప్రభుత్వానికి పూర్తిగా ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య,రాష్ట్ర కార్యదర్శి రఫీ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా నడుచుకుందాం : గుమ్మనూరు ఈశ్వర్



అనంతపురం మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గంలో అనతికాలంలోనే ఎన్డీయే కూటమి అభ్యర్థిగా గుమ్మ నూరు జయరాంను విజయం తెలుగు తమ్ముళ్ల సమిష్టి కృషి అని, ఐకమత్యంగా నడుచుకొని ముందుకు సాగుదామంటూ గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ నాయకులు ఆర్ఆర్ రమేష్ గెస్ట్ హౌస్లో టీడీపీ నాయకులతో సమావేశమ య్యారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం కృషి చేసిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పలు గ్రామాల నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. మొదటగా ఆలయ శుద్ధి, అలంకరణ, అభిషేకాలు, అర్చ నలు, ఆకు పూజ లలతో పాటు దూప దీప నైవేద్యాలు సమర్పించారు. కదిరి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి వారిని మర్యాద పూర్వకంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. వివిద ప్రాంతాలు నుండి భక్తా దులు విచ్చేసి స్వామి వారి సేవలో పాల్గొ న్నారు. ఆలయ ప్రాంగ ణం శ్రీరామ నామ స్మరణతో మారుమోగింది.

# రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించిన తెదేపా శ్రేణులు

రామగిరి మేజర్ న్యూస్: చరిత్ర మర్చిపోలేని వ్యక్తి రామోజీరావు అని రామగిరి మండల తెదేప నాయకులు పేర్కొన్నారు. శనివారం రామోజీ రావు ఆకస్మిక మృతి చెందిన సందర్భంగా రామగిరి మండలం లో తెదేపా కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుధాకర్ మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ జర్నలిజంలో ఆయన కలం పట్టుకుంటే తిరుగులేనిదని ,తన జీవితకాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఒక యోధుడిగా పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రామోజీరావు మృతి బాధాకరమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రామోజీరావు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీనివాసులు, నాగేష్ నాయుడు ,నర్రా వెంకటేష్, జస్వంత్ గోపాల్, నరసయ్య తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న టిడిపి సభ్యులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చి, హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కే.పార్థసారథి , పెనుగొండ నియోజకవర్గం శాసనసభ్యురాలు యస్.సవితమ్మ అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న దేవరకొండ రంగమ్మ (నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు మేజర్ పంచాయతీ సర్పంచ్ కాంటెస్టెంట్) వారి ఫ్యామిలీ సభ్యులు అందరూ కదిరి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో మొక్కు బడి మరియు గుడి చుట్టూ మోకాళ్ళ ప్రదర్శన చేశారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ ముని స్వామి (మాజీ ఎంపీటీసీ), మరియు వారి కుమారుడు దేవరకొండ ఉమాశంకర్ (రాష్ట్ర ఎస్టీ ఎరుకుల కమ్యూనిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ) వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రామోజీ మరణం కలిచివేసింది

## - బిజెపి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్



గోరంట్ల, మేజర్ న్యూస్ : రామోజీ రావు మృతి పట్ల సత్య సాయి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ సంతాపం తెలిపారు. దూరదృష్టి గల రామోజీ రావు మరణవార్త చాలా బాధాకరం. తన పరిశ్రమల వల్ల కానీ, ఫిల్మ్ సిటీ వల్ల కానీ, మార్గ దర్శి చిట్స్ సంస్థ ద్వారా కానీ ఆయన కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పించిన స్ఫూర్తి దాత. ఈనాడు పత్రిక ద్వారా, ఈటీవీ ద్వారా తన ఇంటి పేరు ఈనాడు రామోజీ రావూ గా చేసుకొని ప్రజలకు ప్రభుత్వానికి ఒక నిజమైనా వారధిలా ఉన్న ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు.

# రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించిన దండు శ్రీనివాసులు

శింగనమల,మేజర్ న్యూస్ : రామోజీరావు అస్తమయంపై తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో రామోజీరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈసందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ ఓ సామాన్య కుటుంబంలో జన్మించి మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేక శకం అని తెలిపారు.ఈనాడు గ్రూప్ సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉపాధి కల్పించారు. ఎన్నో సవాళ్ళు, సమస్యలను అధిగమించి ఎవరికీ ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలు నడిపిన విధానం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు.మీడియా రంగంలో ఆయన ఓ శిఖరం అన్నారు.రామోజీరావు ఇక లేరనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూప్ సంస్థల సిబ్బందికి తమ ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు.ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ యాదవ్ ,దాసరి గంగాధర మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడిని పరామర్శించిన దండు శ్రీనివాసులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సలకంచెరువు గ్రామంలో పోలీసుల దాడిలో గాయపడిన తెలుగుదేశం పార్టీ నాయకుడు తిరుపాలును తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పరామర్శించారు.శు క్రవారం సాయంత్రం పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన అనంతపురం నగరంలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం నాయకుడు తిరుపాలును తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఇప్పటికైనా మారాలని ఇంకా వైసీపీ నాయకులు చెప్పినట్లు తెలుగుదేశం నాయకులు పై దాడులు చేస్తే సహించేది లేదని తెలియజేశారు.గాయపడిన తిరుపాల్ ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని ఆయనకు భరోసాను కల్పించారు.

# చరిత్ర మరిచిపోలేని వ్యక్తి రామోజీరావు

## - చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన తెదేపా శ్రేణులు



ధర్మవరం మేజర్ న్యూస్ : చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు పాఠకులకు తీరని లోటని, చరిత్ర మరువ ని మహనీయుడు రామోజీరా వు అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో రామోజీరావు చేసిన సేవలను తెదేపా శ్రేణులు కొనియాడారు . ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ తెదేపా కార్యాలయంలో రామోజీరావు ఆకస్మిక మృతి చెందిన సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలతో తెదేపా శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీ రావు మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు పాటు తెదేపా శ్రేణులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ జర్నలిజంలో ఆయన కలం పట్టుకుంటే తిరుగులేనిదని, ఎంతోమంది ఆయనను బెదిరించిన అధరని బెదరని వ్యక్తి రామోజీరావు అన్నారు. తన జీవితకాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఒక యోధుడిగా పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రామోజీరావు మృతి బాధాకరమని తెదేపా నాయకులు అన్నారు ఈ సందర్భంగా రామోజీరావు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ ఓబిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, నాగూరు సేన్, పాలెం వెంకటేష్, ఉప్పునేసిన పల్లి సర్పంచ్ ముత్యాలప్ప చౌదరి, రాళ్లపల్లి షరీఫ్, విజయ సారథి చౌదరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు ఘన నివాళులు..



రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఈనాడు గ్రూప్ సంస్థ అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈ చిన్నప్పయ్య, నరసింహులు, కన్వీనర్ నరహరి, ఈసీ హరీష్, వీరాంజనేయులు, వజీర్ భాష, టైలర్ ఆంజనేయులు చెన్నకేశవులు, చంద్రశేఖర్, దాసరి కనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరి రామోజీరావు మృతికి నివాళి..

బత్తలపల్లి, మేజర్ న్యూస్: ఈనాడు గ్రూప్ సంస్థ అధినేత పారిశ్రామికవేత్త రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటు ప్రజాపక్ష పార్టీ అలుపెరగని అక్షర యోధుడు రామోజీరావు మృతి తీరని బాధాకరమని తెదేపా నాయకులు అన్నారు. శనివారం ఉదయం మండల తెదేపా కార్యాలయంలో, తెదేపా జిల్లా రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి జగ్గు నివాసం నందు రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జిల్లారైతు కార్యనిర్వాహ కార్యదర్శి జగ్గు, ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి సాంబ, నాగేంద్ర, హరి, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు





## బిజెపి నాయకుల సంబరాలు..

కదిరి, మేజర్ న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సంద ర్భంగా శనివారం పట్ట ణంలో భారతీయ జనతా పార్టీ నాయ కులు ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వ హించారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి చిట్టచివరి ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందించారని, కాబట్టే దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ మరొక్కసారి ప్రజలు దీవించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీటి ఆంజ నేయులు, సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజనేయులు, మైనార్టీ నాయకులు మైనుద్దీన్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షు లు హస్నాపురం చంటి, జిల్లా కార్యదర్శి మేకల్ నాగార్జున, అశోక్, నల్లచెరువు మండల అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బెల్లాల ఉత్తమ రెడ్డి, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు ప్రతిబంధకంగా మారిన జీవో 117 రద్దు చేయాలి..




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 17వ కౌన్సిల్ సమావేశంలో విజయవాడ నిర్వహించగా.. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్ హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయు లకు సంబంధించిన దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. విద్యకు ప్రతిబంధ కంగా మారిన జీవో 117 రద్దు చేయాలని, నూతన ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధా న్యత ఇవ్వాలని కోరారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ స్కీం వర్తింపచే యాల ని, మెగా డీఎస్సీ వీలైనంత త్వరలో ప్రభుత్వం నిర్వహించా లని కోరారు. సిపి యస్ రద్దు కు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవా లని, ఈ హెచ్ఎస్ పథకాన్ని సరిచేసి సక్రమంగా వినియోగం లోకి తేవాలని, ఏపీ జిఎస్ఐ మిస్సింగ్ క్రెడిట్లను గత షెడ్యూల్ ఆధారంగా వారే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మొక్కుబడి తీర్చుకున్న టీడీపీ కార్యకర్త..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మండల పరిధి లోని బాలేపల్లి తాండా టీడీపీ నాయకులు జున్ను మల్లమ్మ నేతృత్వంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల 101 టెంకాయలు కొట్టి మొక్కుబడి చెల్లించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడీపీ అధి కారం లోకి రావడంతో పాటు, కదిరి ఎమ్మెల్యేగా ప్రజానేత కందు కుంట వెంకటప్రసాద్ గెలిపొందాలని మొక్కుకొన్నామని, మా కోరిక నెరవేరిందని అందుకే స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నట్లు తెలిపారు. అభివృద్ధికి మారుపేరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. కార్యక్రమంలో నాయకులు చెవిటి శ్రీనివాసులు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జున్ను విశ్వనాథ్, రామ్మో హన్, బాలకృష్ణ, ఆనంద్, సురేష్ టీడీపి కార్య కర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఈనాడు అధినేత రామోజీరావుకు ఘన నివాళులు

### - రామోజీరావు మృతిపై సంతాపం తెలిపిన పాత్రికేయులు,నాయకులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఈనాడు సంస్థల అధినేత రామో జీరావు అనారోగ్యంతో మృతిచెందగా కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా లో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, పాత్రికేయులు ఆయన ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి అత్యంత బాధాకరం. అయన లేని లోటు పత్రికా లోకానికే తీరని లోటు అని , భారతీయ జనతా పార్టీ నాయ కులు మాజీ శాసన సభ్యులు ఎమ్మెస్ పార్థసారథి అన్నారు. నివాళులు అర్పించిన వారిలో మహాజన జర్నలిస్ట్ ఫెడరేషన్ సత్య జిల్లా అధ్యక్షుడు ఎల్లంరాజు, నాయకులు గంగాధర్ , టిడిపి నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రాజ శేఖర్ బాబు, ఉద్యోగ సంఘ నాయకులు, ఆనంద్ నాగరాజు, జర్నలిస్టు సంఘ నాయకులు , ఎల్లం రాజు, సోమశేఖర్ , శ్రీనివాసులు చలపతి లు పేర్కొ న్నారు. ఆయన పవిత్రమైన ఆత్మకు



శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఎల్లవేళలా మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి కోరుకుం టున్నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీకి కదిరి వైఎస్సార్సీపీ నాయకుల ఫిర్యాదు..

పుట్టపర్తి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఫలి తాల అనంతరం వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తల చేస్తున్న దాడులను వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శని వారం కదిరి వైసీపీ ఇన్చార్జి బి ఎస్ మక్బూల్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకే శ్వర్ రెడ్డి, అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చాంద్ భాషతో పాటు ఆ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని జిల్లా కేంద్రంలోని వారి కార్యా లయంలో కలిసి ఫిర్యా దు చేశారు. ఈ నెల 4 నుంచి కదిరి నియోజక వర్గంలో కొందరు టీడీపీ కార్యక ర్తలు దాడులు చేస్తూ అల జడులు సృష్టిం చడం తోపాటు సామాన్యుల ను సైతం భయాందోళ నకు గురి చేస్తున్నట్లు ఎస్పీ దృష్టికి తీసు కొచ్చారు. పదేపదే కవ్వింపు



చర్యలకు పాల్పడుతూ అల్లర్లు సృష్టస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పి పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, మున్సి పల్ చైర్మన్ పరికి సాదిక్ భాష, షామీర్, వెంకట రామి రెడ్డి, ఫైజుల్లా, జడ్పిటిసి కృష్ణ నాయక్, కౌన్సిలర్ రాంప్రసాద్, కలాం పాల్గొన్నారు.

# రామోజీరావుకు నివాళులర్పించిన తెదేపా నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు ఆకస్మిక మృతి పట్ల మండల కేంద్రమైన నల్లమాడలో శనివారం ఆర్డిటి కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నే నాయకులు మాట్లా డుతూ ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు చేసిన సేవలను కొనియాడారు. అంతేకాకుండా ఈనాడు పేపర్ స్థాపించి ఎంతోమందికి స్ఫూర్తిని నుంచి మహోన్నత వ్యక్తిగా ప్రపంచ స్థాయి గుర్తిం పు పొందారని



పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయిక...

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 2001-04 సంవత్సరంలో డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ కలయిక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ప్రస్తుత ప్రిన్సిపాల్ స్మిత, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకులు రామచంద్రారెడ్డిలు హాజరయ్యారు. నాటి పూర్వ విద్యార్థులు ఆనాటి చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని వారి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తో విశ్రాంత కామర్స్ అధ్యాపకులు రామ చంద్రారెడ్డిలను పూల మాలలతో సన్మా నించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మస్తాన్ వలీ, సుస్మిత, నరేష్, అనసూయమ్మ, ఫిరోజ్ సుభహాన్, పద్మ, లీల, ఫాజిల్, రామాంజనే యులు ఇందాదుల్లా, భాగ్య, సురేష్ కుమార్, ఆదినారాయణ, నాగమ ణి, రెడ్డప్ప ఇతర పుర విద్యార్థులు పాల్గొన్నారు.





## విరామ బైబిల్ పాఠశాల పిల్లల ర్యాలీ

అనంతపురం మేజర్ న్యూస్ : పామిడి.పట్టణ సీఎస్ఐ ఐ చర్చిలో గత రెండురోజులుగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విరామ బైబిల్ పాఠశాల పిల్లలు శనివారం ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్, పాస్టరమ్మ, సువర్ణమ్మ, సండేస్కూల్ టీచర్ ఎన్ ప్రిస్కిల్లా రత్నరాజు, బైబిల్ టీచర్లు ఏసుకాంత్, డేవిడ్ ప్రిన్స్ సారథ్యంలో వారు నెహ్రూనగర్ పురవీధుల్లో పిల్లలు కిరీటాలు శిరోధార్యంగా ధరించి భోలో యేసు మహరాజ్కో జై, యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అంటూ... నినదిస్తూ ర్యాలీ చేశారు. దేవుని గూర్చిన ఆట పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను రంజింపజేశాయి. ఈసందర్భంగా విరామ బైబిల్ పాఠశాల పిల్లలకు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో చర్చి సభ్యులు, సెక్రెటరీ పరదేశి విజయశేఖర్రాజు, వీరయ్య, బుజ్జిబాబు, అబ్రహాం, అల్లీపీరా, యేసురత్నం, బాబావలి, స్ధానీ, ప్రసాద్, రజని, వాణి, భారతి, రేచెల్, మహిమ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గాయపడిన జింక మృతి



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని పులేరు గ్రామ సమీపాన కుక్కల దాడిలో గాయపడి న కృష్ణ జింక సమాచారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. కుక్కల దాడిలో జింక తీవ్రంగా గాయ పడినట్లు సమాచారం అందడం తో అటవీ సిబ్బంది సదరు కృష్ణ జింకను గోరంట్ల పశు వైద్యశాలకు చికిత్స కోసం తరలించారు. పశు వైద్యాధికారి గాయపడిన కృష్ణ జింకకు చికిత్స నిర్వహిస్తుండగా కొంత సమయానికె కృష్ణ జింక చనిపోయినట్లుగా నిర్ధారించారు. దీంతో కృష్ణ జింకకు పోస్టుమార్టం నిర్వహించి దహనం చేసినట్లు అటవీ శాఖ అధికారి కె.రాహుల్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు తెలిపారు.

## మీసం తీయించుకుని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలి

**– ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి సంఘాల నాయకులు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా 2024 ఎన్నికల్లో పరిటాల కుటుంబం గెలిస్తే మీసం తీయించుకుంటానని సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెంటనే మీసం తీయించుకుని మాట నిలబెట్టుకోవాలని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు డిమాండ్ చేశారు. మాటను నిలబెట్టుకోకపోతే 10న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటిని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారి సంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని, ఇందుకు సహకరించాలని రాప్తాడు పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ, సీఐలను శనివారం కలసి కోరారు. ఈ సందర్భంగా ఏపీ ముత్యాలు మాట్లాడుతూ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విసిరిన సవాల్ కు కట్టుబడి మీసం తీయించుకుని రాజకీయ సన్యాసం స్వీకరించాల న్నారు. లేకపోతే 9న ఆదివారం సాయంకాలం లోపు రాప్తాడు నియోజకవర్గం ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రకాష్ రెడ్డి ఇంటిని 10న సోమవారం ఉదయం 11



గంటలకు ముట్టడిస్తామని హెచ్చరించారు. ముట్టడి సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా రాప్తాడు, అనంతపురము రూరల్ పోలీసులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ ముత్యాలప్ప, నాయకులు గొల్లపల్లి కదిరప్ప, చర్మల రాము, పాల్గొన్నారు.